# పిచ్చిబుచ్చమ్మ

కొత్తపల్లి సూర్యారావు


చింతపల్లివారి త్యాగ మెఱుఁగనా! కస్తూరివారి యింటిపేరుబండారము తెలియదా! కొంగ జపము క్రొత్తదా! పింగళివారి పేకి నాచుట్టమే. ముసుపలబుచ్చయ్యకుటుంబములోనిదానను. మునుపటి యాకుటుంబములు వేఱు. ఇప్పటి కుటుంబములదారి వేఱు. తాటియాకుకుటుంబము, నత్తగుల్లకుటుంబము, గడబభాషాకుటుంబము. తలుపున్నచోట నెల్లఁ గప్ప తాళముండునా! ఆక్షేపణలే యీకాలములో నెక్కుడు. తాముచేయుపనులు వారిపనులకంటె హీనములు—చీమ కాలంతతప్పు పట్టుకొని యేనుఁగుకాలంతతప్పు చేయుచున్నారు. అసను. ఎవ్వరిపీఁ పెవ్వరికిఁ గనఁబడినది. పురాణకుటుంబము, ప్రబంధకుటుంబము, నాటకకుటుంబము, నవలాకుటుంబము. నవలాశబ్ద మెప్పుడుపుట్టినది? మొదట రాజశేఖరచరిత్రవిమర్శనములో బైలుదేఱినది. దానిపుట్టు కెఱుఁగరు గాని దాని నెఱుఁగనివారు లేరు. అంతకంటె ముందున్న దనువారితో పందెము! అన్నిటికిఁ గప్పతాళము లుండెనా బియ్యము గడుగు బుట్ట నిండును. తలగీసి, దిగపారఁగాదు — ఉప్పులాగు నిలువఁబెట్టి కొలువ వచ్చును. విశ్వామిత్రసృష్టి బైలుదేఱుచున్నది. అందఱును దుర్బలులే. అంగుష్ఠప్రమాణముగల వాలఖిల్యాదుల కుటుంబములు, ఒక్క పురుషుఁడే పురాణములో నొకరీతిని వర్ణింపఁబడును. ప్రబంధములో నొకరీతిని-అతఁడే నాటకములో నెట్లుండునో మీరు దినదినము చూచుచున్నారుగదా. నవలలోఁ జెప్పవలసినదేలేదు. అద్భుతములు స్వభావవిరుద్ధములు నుండఁగూడదు గనుగ తద్దినమునాఁడు పవిత్రమువలె వ్రేళ్లనడుమ సిగరెట్టలంకారముక్రిందఁ బరిగణింపఁబడుచున్నది. సన్నాయకలక్షణములుపోయి సాధారణపురుషుఁడుగా గ్రహింపఁబడును. చెప్పుదెబ్బల మారీయని నానోట గడ్డిపెట్టినను సరియేగాని, అత్తమాట యెవ్వతె వినుచున్నది. పొట్టిబాతు లీఁదఁగలవు. కుక్క మొఱుగును. గాడిద బూడిదలోఁ బొరలును. ఎవ్వరెఱుఁగని రామాయణ మిది! మాటమీఁద మాట వచ్చును. వసుచరిత్రము చింపివేయుమన్నావా! మఱిపత్రికలలో నెక్కుడఁజూచినను విరహము, వియోగము, ముద్దు, కౌఁగిలింత, భ్రమరము—తానుబెట్టుకొనని దొకబిచ్చమా, మాయాఁడువాండ్రే సిగ్గువిడిచినారు. మగవారిమీఁదనైన మేలే, మామీఁదనే పురుషులు దుండగపుదారిని బన్యములు చెప్పుచున్నారని తామే తమ్మును వర్ణించుకొనుట, అవికలులేని బొమ్మలు వేసికొనుట, పత్రికలలోనికిఁ బంపుట—నేనా పిచ్చిదానను నన్నన్నవారా! ప్రాంచద్భూషణబాహువును దప్పు పట్టి — ఇప్పటికవి — ఏదీ తలుపుదగ్గిరసా పెట్టు— ఉఊ, ఒక్కముద్దు. అని పత్రికలలో నెక్కించుచున్నాఁడు. తెనుఁగుమీఱి వాని నన్నిభాషలలోనికిఁ దర్జుమాలా. ఆఁడుదానికే పుట్టినది. లంకాయాగము మూలఁబడవేసి నాకోడలు—నోవలుపుచ్చుకొన్నది. పిలిచినఁ బలుకదు. ఉండత్తా! రాజేశ్వరి యెట్లుతప్పుకొన్నదో జయపాలునిచేతులలోనుండి— ప్రకరణము పూర్తిచేసి పుడకలు తెచ్చెదనని యేమోచెప్పును. బెజవాడలో విజయసేనుఁడు — రాజమహేంద్రములోఁ గామపాలుఁడా. ఇది స్వభావమేనా. పేరు లిప్పటివేనా. ఎప్పుడైన నున్నవా. పఱుపుక్రింద జాబులా. గదులపెట్టెలోఁ బ్రేమలేఖలా. ఆవకాయలచిట్టట్టుక యుత్తరములు చదువుకొనుటకు రహస్యస్థలమా. ఆహా! నవలా నీది యిప్పటి రాజ్యము. నాబుద్ధి చంచలమఁట — మతిచలించినయెడలఁ బంద్రెండవయేఁటఁ బెండ్లియైనది — పదుమూఁడవయేఁట వారు దేశాంతరము వెళ్లినారు. ఇప్పటికిరాలేదు. ఇప్పుడు తిరుగఁబడి చెప్పుదెబ్బలు కొట్టుచున్న చెట్టంతకొడుకును— తురకలలోఁ గలిసిపోయిన కూఁతురు—నేను వీరి నెట్లుపెంచినానో దైవమునకెఱుక— గంపంతకన్నుతోఁ జూచుచున్నాఁడు నాదేవుఁడు.— ఈయూరు దాటి

పోయితినా, యీవీథివిడిచితినా, యీయింటిపట్టు దెబ్బయినను విడిచితినా. వేఱొక్కచోటికిఁ బోయితినా. నాకుఁ జలనబుద్ధియున్నదా. చంచలమేదీ! నాజోలి యెవ్వరికి గావలసినది. నన్నెవ్వరు పెంచినారు. నాకెక్కలు నేను—దేవునకుఁ గాదు మీకన్నలకు నే నిప్పుడు బరువుగానున్నానా. ఎవ్వరికిఁ బుట్టినావురా—యన్నట్లు—మాకుఱ్ఱవాఁడు తెగనీలిగియెగసి పడుచు నిల్లుపట్టఁడు. సిగ్గులేక— తగుదునమ్మా యని యన్నింటిలోఁ దానే—ఇపుడిపుడు నేను బైటఁ దిరుగుటకు సిగ్గుపడుచున్నాను. వీనికేమమ్మా. ఆధైర్యము! పెంచినమాట నిజమే కాని నానగలన్నియుఁ బుచ్చుకొని బుంగలోఁ బెట్టినాఁడు, మునసబుతో మాటలాడుకుమని చెవి నిల్లుగట్టుకొని చెప్పినను—పోరినను—వాఁడు కార్యదర్శి, తాను ప్రధాని—నాదిబ్బలాగున్నది. డబ్బు లేదుగా. పూఁటగడచు దిక్కులేదురా యని బతిమాలుకొన్నను—నాదిక్కుమాలినయల్లుఁడు కొంపవిడువఁడు. మీకు నవ్వులాటే—నామొగము. ఇంకను అత్తాశ!—వల్లకాడు. ఎన్నిబుద్ధులు చెప్పినను మొగముమీఁదఁ జిక్కగాఁ బేడనీళ్లు చల్లిపోయినది. పంచను బడియుండవే—అన్నాను. దినదినము సిగపట్లగోత్రము—ఉప్పరివదినెతో—నేనుండలేనే యన్నది. మనయింటఁ బనిచేసిన తురక—లోకువపడిపోయెదవే యంటిని—నేను క్రొత్తగా నిపు డెవ్వరిమీఁదఁ బ్రేమ దెచ్చుకొందునే తల్లీ! యని నోటినిండఁ బలికి జమీనాబీ వేషము వేసినది. కరణముగారు చేయించి పెట్టినది. జంగముదేవరకు విధిలేక యిచ్చివేసి బెంగతో నేడ్చుచున్నానామిద్దెటుంగరము — నాకొమారైముక్కుతురక బులాకి చూచినపుడెల్ల జ్ఞప్తికి వచ్చును.—కుఱ్ఱవాఁ డెక్కడికో పోయినాఁడు. కనఁబడుటలేదని నామనుమనిగూర్చి కూఁతురు వచ్చిచెప్పినది. కాలుగాలినపిల్లిలాగునఁ దిరిగి తోళ్లసాపులోఁ బట్టుకొని యింటికిఁ బంపినాను. ఇంక మా "వెధవ" కనఁబడవలయును. ఎద్దువంటిపెండ్లమును బెట్టుకొని కుఱ్ఱకుంకలాగున వీథులవెంటఁ దిరుగుటకు సిగ్గులేదా. ఏమందురు. మన వాండ్రు—కఠినవాక్యము లాడఁగూడదన్నారు నిజమే. "వెధవ" యేనిఘంటులలో నున్నది. విధవా శబ్దమునకు మాఱుగా వాడియుండరు. తర్వాత క్రమముగా మన వారు తెలియక మార్చి విధవాపరముగా నుపయోగించి వెధవ, వెధవకలము, వెధవకొంప యనుచు సర్వమును దన్మయము చేయుచున్నారు. "వ్యధ్వ" అనలేక దానిని వికారము చేసినారు. ఓరివ్యధ్వా అంటే ఓరి తప్పుదారిని నడచువాఁడా, చెప్పినమాట విననివాఁడా. వ్యధ్వః-దురధ్వః, కదధ్వః=కాపథః-విధవాశబ్దము నోటినిండ మన వారు పూర్వ ముచ్చరించియుండరు వ్యధ=వెత యైనది. వ్యధ్వః-వెధవయైనది. ఇది నాపిచ్చి బుచ్చెమ్మ తలఁపు. మాలపల్లెలోనుండి తెరవెళ్లి మావాఁడు చేతిలోనిడబ్బు చెల్లువఱకు రాఁడు. ఎన్నిమతములు స్వీకరించినను సమ్మతమైన మతము దొరకలేదు. లోకమందఱితోపాటుగాని నేనొక్కతెను గానుగదా. చాలశ్రమపడి యిన్ని సంకరములు చేసితినిగాని, మావదినె నీడపట్టున నుండి సునాయాసముగ విందులకుఁబోయి యన్నిమతములు నుప్పుగలిపినది. ఉప్పరికోడలు నాపై నధికారమా, ఇన్నాళ్లకు! నాకేదో యింత తిండిదారిచూపిన వేఱింటి కాఁపురము పెట్టెదను. నాకొడుకునకై వీథులవెంటఁ దిరుగుచున్న నేను పిచ్చిదానను, బతిమాలినదాన నంట. వీరందఱు నాకంటెఁ బెద్దలా! నేను రథముక్రిందికి రహస్యముగాఁ బోవుదానను. నాకంటె వీరు ముందుగాఁ బోయి యక్కడ కథలు చెప్పుకొందురు. చెవరనాడు కొనుట యెందుకని నేను మెత్తపడినకొలఁది నామీఁద వీరు నల్లేఱుమీఁదిబండ్లా. పిచ్చిముండను. నాకుఁబిసాళ మెత్తైనా—ఎనిమిదోపన్నము పారాయణ మొదలుపెట్టెదను. ఏమి! మాటలాడరు! నన్నుఁ బోషింపలేమని భయపడియే లేచిపోయినారా. మీరు రండు, వచ్చితిరా, మిమ్ముఁ బువ్వులలోఁబెట్టి పూజించుకొందును. నెత్తిమీఁదఁ బెట్టుకొని తిరుగుదును. ఎంతపెంచినను, కొడుకు లెవ్వరికో మావెంకమ్మపిన్నిలాంటివారికిఁగాని పనికిరారు. ముప్పు గడుపరు. మీకును నాకును గలకాలము సంబంధము విడువదు. ఎంతపెట్టినను పైవారు పైవారే. ముసలితనము వచ్చినది. మీకు విధాయకము. ఏదో పిచ్చికళమీఁదనే వీరి నందఱును దిట్టుచున్నా ననుకొను

చున్నారు గాని — నిజముగా నాకు మీరు లేకయే పిచ్చియెత్తినది. మీ కొఱకే నాకు మతి పోయినది. రాముఁ డేమన్నాఁడు — "భద్రం తస్య సుమా మహస్య" అన్నాఁడు-రండు. వివాహబంధము పచ్చాకు బొట్టువలెఁ బరలోకములోఁగూడ విడువదు. నేనెంత చెడినను మీ పేరు చెడలేదు. మీ పేరుపెట్టియే నన్నుఁ బిల్చుచున్నారు. నాకదియే మీమీఁది ప్రేమకుఁ బ్రబల సాక్ష్యము. ఈ సంకరకాలములో మమ్ముఁగూర్చి సభలు, ఉత్సవములు సమారాధనలు వచ్చినపుడు ధర్మశాస్త్రచర్చ, మాకొఱకు, సంతర్పణవడ్డనలోనికి మా వాఁడు పోకున్న వడ్డనసాగదు. ఎందుకు వీరి శ్రీముఖములు. పరాశరమాధవీయములు; "ఉదరనిమిత్తం బహుకృతవేషం" ఇదే మాతప్పు. ఇదే నా పిచ్చి.

ఇతి శ్రీః

---



## నీడబొమ్మలు

కో. నరసింహాచారి

1. దుప్పి.
2. ఒంటె.
3. పామాయి మేక.
4. లామా మేక.
5. బాతు.
6. పంది.
7. తోడేలు.
8. మేక.
9. కుందేలు.
10. ఏనుగు.
11. ఎద్దు.
12. ఎలుగుబంటి.
13. కుక్క.
14. శీతాకోకచిలుక.
15. గాడిద.